తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
09 జూలై 2026
పేజీలు : 8
Follow :

## ఆదర్శం ఆ కౌన్సిలర్

- ఆపద ఉన్నాడంటే వాలిపోతాడు
- ఆర్థిక సహాయం చేయడంలో ఘనుడు
- ఆపదలో నేనున్నానంటూ భరోసా
- సాయన్న మనసున్నోడు!
- క్యాన్సర్ బాధితునికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ భాకంసాయికుమార్

**సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :**
ఆపద ఎక్కడ ఉంటే ఆ కౌన్సిలర్ అక్కడ ఉంటాడు. నేనున్నానంటూ భరోసా ఇవ్వడమే కాకుండా ఆర్థిక సహాయం చేయడంలో తనకు తానే సాటి. ఆరవ వార్డులో ఆపద ఉన్నదంటే క్షణంలో అక్కడ వాలిపోయే తత్వం ఆయనది. మనసున్న కౌన్సిలర్ భాకం సాయికిరణ్. వివరాలలోకి వెళితే మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు సుభాష్ నగర్ లో గత ఎనిమిది సంవత్సరాలుగా గడ్డం శ్రీనివాస్ అనే వ్యక్తి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. శ్రీనివాస్ కు ముగ్గురు కుమార్తెలు. కూ లి నాలి చేసుకుంటే కానీ ఆ కుటుంబం పూట గడవదు. అలాంటి కుటుంబానికి ఆరవ వార్డు కౌన్సిలర్ భాగం సాయికిరణ్ గత కొంతకాలంగా అండగా నిలుస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. తిరిగి ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేసుకుందామంటే ఆ కుటుంబానికి వెనుక ముందు ఎవరు లేకపోవడం ఒక కారణమైతే, ఇంట్లో భార్య రజిత ముగ్గురు పిల్లల బాగోగులు చూసుకుంటూ క్యాన్సర్ బారిన పడ్డ భర్త శ్రీనివాస్ కు చేదోడు వాదోడుగా ఉంటుంది. దీంతో ఆ కుటుంబం ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ను ఆశ్రయించగా, బుధవారం బాకం సాయికిరణ్ గడ్డం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి 5వేల ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా తన సొంత కారులో హైదరాబాద్ బసవ తారకం ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని తన అనుచరులకు తెలిపి ఇంకా ఏమైనా సహాయ సహకారాలు కావాలంటే తాను చేస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి ధైర్యం చెప్పాడు.బాకం సాయికిరణ్ ఆరవ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అట్టడుగు నిరుపేద కుటుంబాలకు పెద్దన్నగా సహాయ సహకారాలు అందజేస్తూ, మనసున్న మంచోడు మన సాయి కిరణ్ అని అభినందిం చడంలో ఎలాంటి సందేహం లేదు.ఆరవ వార్డు ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాకుండా నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ ఆరవ వార్డు కౌన్సిలర్ బాకమ్ సాయికిరణ్ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి కిరణ్,ఆరేపల్లి హేమన్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



## గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్‌లో 27 మంది విద్యార్థులకు ఉద్యోగ అవకాశం

### - ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :**
జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉద్యోగ ఇంటర్వ్యూలలో 27 మంది విద్యార్థులు ఎంపికైనట్లు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన మొత్తం 37 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 27 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) పెద్దపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) మంథని, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) పెద్దపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) గోదావరిఖని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మారం, మైనారిటీ జూనియర్ కళాశాల (బాలికలు) మంథని, మోడల్ స్కూల్ధర్యాపూర్ తదితర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 22వ తేదీ నుంచి హైదరాబాద్‌లో మూడు నెలల పాటు ఉచిత భోజనం, వసతితో కూడిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఈ శిక్షణ ఉండనున్నదని చెప్పారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ఉన్నత విద్యను కొనసాగించేందుకు కూడా కంపెనీ అవసరమైన సహకారం అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలను జిల్లాకు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన 27 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి సంస్థలో మంచి ప్రతిభ కనబరచడంతో పాటు తమ కుటుంబాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన,జిల్లా యువజన క్రీడల అధికారి సురేష్ ,గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ హెచ్‌ఆర్ మేనేజర్ ఎం. ప్రభాకర్ రావు, హెచ్‌ఆర్ ప్రతినిధి ఖలీల్, , తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ ప్రయోజనాల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం

- ఎండాకాలంలో నిర్మాణం చేస్తే వాన కాలంలో కూలిపోయే ప్రాజెక్టులు బిఆర్ఎస్ కట్టినవి
- రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనివే
- ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు



**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో స్థానిక కాంగ్రెస్ నాయకులతో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, ప్రాజెక్టులపై రైతులకు ప్రజలకు విష ప్రచారాన్ని చేరవేస్తున్నారని అవి ఎవరి ప్రయోజనాల కోసం చేస్తున్నారో ప్రజలకు, రైతులకు తెలుసని అన్నారు. రైతన్ననికి అవసరమైన నీరు అందించేందుకు పైపుల ద్వారా ఎత్తిపోసే అవసరం లేకుండానే తుమ్మడి హెట్టిని ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తూమ్మిడి ఎట్టి నుండి ఎల్లంపల్లి కి నీరును తీసుకువచ్చే విధంగా రూపకల్పన చేపట్టారని తెలిపారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక లక్ష కోట్ల రూపాయలతో ప్రజా ధనాన్ని వెచ్చించి కాలేశ్వరం ప్రాజెక్ట్ తమ స్వార్థ ప్రయోజనాల కోసం వారి కుటుంబ ప్రయోజనాల కోసం నిర్మాణం చేపట్టారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఎస్సారెస్పీ ఎల్లంపల్లి వరద కాలువల ద్వారా ఈ రాష్ట్ర రైతాంగానికి కాలేశ్వరం తో సంబంధం లేకుండా గతంలో ఎన్నడు లేని విధంగా 83 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతంగం పండించేందుకు నీరును అందించడం జరిగిందన్నారు. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఉన్న సమయంలో 200 కోట్లతో వరద కాలువలకు శంకుస్థాపన చేపట్టారని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వరద కాలువలను పూర్తి చేసి ఎస్సారెస్పీ ద్వారా రెండు డ్యాములు నింపారని తెలిపారు. తుమ్మిడి ఎట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్ రెడ్డి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఐదున్నర కోట్ల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు పెట్టి వరద కాలువల నిర్మాణం చేపట్టిందని 182 కిలోమీటర్ల పైన కాలువల నిర్మాణం పూర్తయిందని వివరించారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు లేఖ ఇచ్చారని వివరించారు. మీ పాలనలో ఎండాకాలంలో ప్రాజెక్టులు మొదలుపెడితే వానకాలంలో కూలిపోయే పరిస్థితిలో నెలకొన్నాయని దానికి నిదర్శనమే కాళేశ్వరం ప్రాజెక్టు అని వివరించారు. హుస్సేమియా వాగులపై నిర్మాణం చేసిన చెక్ డ్యాముల సైతం కూలిపోయాయి పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్న సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలను బయట పెడుతుంటే అప్పటి మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ని అడ్డుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీ వరిదని వివరించారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి, ధర్మారం, మంథని ప్రాంతాలకు నీళ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులన్ని నాగార్జునసాగర్, పులిచింతల,హుస్సేన్ సాగర్, శ్రీశైలం, ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి, మిడ్ మానేరు లోయర్ మానేరు ఏకశిలా, ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణమయ్యాయని ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉన్నాయని తెలిపారు. అబద్దాలను ప్రజలకు చెప్పడం మానేసి అవసరమైన సలహాలు సూచనలు అందించాలే తప్ప మోసపు మాటలు చెప్పడం మానుకోవాలని అన్నారు. హరీష్ రావు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సశ్యామలమవుతుందని అబద్ధపు మాటలు చెప్పారే తప్పా ఈ ప్రాంతానికి నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు మరియు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీల ఆరోగ్య సంరక్షణ, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి

**- జిల్లా వైద్య ఴ ఆరోగ్య శాఖాధికారి డా. వై. పవిత్ర**

**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం లో బుధవారం పెద్దపల్లి,జిల్లా వైద్య- ఆరోగ్య శాఖాధికారి డా. వై. పవిత్ర జిల్లా పరిధిలోని ఆరోగ్య పర్యవేక్షకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో గర్భిణీ స్త్రీల నమోదు,క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీల కొరకు నిర్వహించే పరీక్షలు, హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, అవసరమైన వైద్య సేవల అందజేతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి గర్భిణికి నాణ్యమైన మాతృ ఆరోగ్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి వెంటనే పరీక్షలు నిర్వహించి సకాలంలో తగిన చికిత్స అందించాలని ఆదేశించారు.అనంతరం నెలవారీ నివేదికలను సమీక్షించి,అన్ని నివేదికలను సకాలంలో, ఖచ్చితమైన సమాచారంతో సమర్పించాలని అధికారులకు సూచించారు. శాఖకు సంబంధించిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా శ్రీరాములు, జిల్లా స్థాయి అధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు...

## ఉద్యాన శాఖ సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - గడ్డం శ్యాం ప్రసాద్

**పెద్దపల్లి,జూలై 08(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లాలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సమీకృత ఉద్యానాభివృద్ధి మిషన్ (ఎం ఐ డి ఎచ్) పథకం కింద కూరగాయలు, పూల పంటలు, పసుపు సాగు, మల్చింగ్ షీట్లకు సబ్సిడీ అందజేయబడుతోంది. అలాగే సూక్ష్మ నీటిపారుదల పథకం (మైక్రో ఇరిగేషన్ స్కీమ్) ద్వారా డ్రిప్ మరియు స్ప్రింక్లర్ నీటిపారుదల వ్యవస్థల ఏర్పాటుకు కూడా సబ్సిడీ కల్పిస్తున్నట్లు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు.

పెద్దపల్లి జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యాన శాఖ సబ్సిడీ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు.అర్హులైన రైతులు తమ గ్రామ పరిధిలోని సంబంధిత హార్టికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఎచ్ ఇ ఓ) లేదా హార్టికల్చర్ ఆఫీసర్ (ఎచ్ ఓ) ను సంప్రదించి క్రింది పత్రాల జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు సమర్పించాలి.

- పట్టాదారు పాస్‌బుక్
- ఆధార్ కార్డు
- బ్యాంకు పాస్‌బుక్
- పాస్‌పోర్ట్ సైజు ఫోటో

రైతులు ఈ సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకే ఎన్నికలు

**- ఆల్ఫోర్స్ లో విజయవంతంగా హౌస్ ఎలక్షన్స్**

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**




**సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :**

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు పోటీ తత్వాన్ని పెంచేందుకే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు హౌసె ఎలక్షన్స్ నిర్వహిస్తున్నామని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు హౌసెస్ ఎలక్షన్స్ నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో నాలుగు గ్రూపుల మధ్య సంవత్సర కాలం పాటు వివిధ రంగాల్లో పోటీలను నిర్వహించడంతో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు దీంతో వారిలో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు ధ్రువ,లక్ష ,తేజస్ ,సరస్ గ్రూపుల మధ్య పోటీలు నిర్వహించగా విద్యార్థులు కెప్టెన్, వైస్ కెప్టెన్ల కోసం పోటీపడ్డారు. సాధారణ ఎన్నికల మాదిరిగా వారికి సింబల్స్ కేటాయించి ఎన్నికల తీరును ఏర్పాటు చేయక విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.సాధారణ ఎన్నికలు ఎలా ఉంటాయో విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే నిర్వహించడంతో విద్యార్థులకు పూర్తి అవగాహన కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థినీ,విద్యార్థులు,అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగురాలైన మహిళకు నూతన దుస్తులు అందజేత

**సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :**



పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలోని దివ్యాంగురాలు మండలం లోని చిన్న కల్వల కు చెందిన,సరోజన కు గత కొద్ది రోజులుగా తోడుక్కోవడానికి మంచి వస్త్రాలు లేకపోవడంతో, గమనించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ తన సొంత డబ్బులతో దివ్యాంగురాలైన యువతికి రెండు పంజాబీ డ్రెస్సులు కొని అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ,చిన్న కల్వల కు చెందిన కడు నిరుపేద కుటుంబం తినడానికి తిండి లేక ఉండే ఇల్లు మాత్రమే ఉండే వీరి కుటుంబం రోడ్డుమీద వెళుతున్న రహదారుల దగ్గర బిక్షాటన చేసుకొని జీవిస్తూ ఉండటాన్ని గమనించి, మానసిక వికలాంగులకు కేంద్రం సిబ్బంది రోజు చిన్న కల్వలకు వెళ్లి వారిని తీసుకువచ్చి భోజనం పెట్టి వారి ఆరోగ్య పరిస్థితిని చూస్తున్నారు. ఆ,యువతికి వేసుకోవడానికి మంచి దుస్తులు లేకపోవడంతో మానవతా దృక్పథంతో రెండు పంజాబీ డ్రెస్లు తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్, సెంటర్ ఇన్చార్జి శ్రీనివాస్,సిబ్బంది సరస్వతి,కళ్యాణి,తదితరులు ఉన్నారు.

## పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు మరువలేనివి

**- ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు**

సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :

సుల్తానాబాద్ మున్సిపల్ మొదటి వార్డు సుగ్లాంపల్లిలో దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాల్లో తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే రమణారావు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే, ఔటర్ రింగు రోడ్డు, రాజీవ్ రహదారి, ఇంకా మరెన్నో సంక్షేమ పథకాలు అమల్లోకి తీసుకొచ్చి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిలో నిలిచిపోయారని, ఇవి కేవలం పథకాలు, అభివృద్ధి పనులు మాత్రమే కాదని డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి దూరదృష్టికి, ప్రజా సంక్షేమ పాలనకు చిరస్మరణీయ చిహ్నాలని అన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆ మహానేతకు నా ఘన నివాళులు తెలుపుతూ ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగి రి శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,కౌన్సిలర్లు ఉట్ల మన ప్రదీప్,సిద్ధ తిరుపతి,చింతల రాజు,ఈర్ల రూప శేఖర్, కాంగ్రెస్ సీనియర్ నేత దుగ్యాల సంతోష్ రావుతోపాటు కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి,సాయిబాబా దేవాలయంలో 17వ వార్షికోత్సవ వేడుకలు

**- స్వప్న కాలనీలో సాయినాథుని వార్షికోత్సవానికి సర్వం సిద్ధం**

**- భక్తులకు మహా అన్నదానం**

**సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :**

పట్టణంలోని స్వప్న కాలనీలో వెలసిన శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయంలో 17వ వార్షికోత్సవం, గురుపౌర్ణమి మహోత్సవాలను గురువారం 9న ఈవైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు తెలిపారు.ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహక కమిటీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.ఉదయం 5 గంటలకు కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవాచనం, సాయిబాబా విశేష అభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అర్చనలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించనున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహామంగళహారతి అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం, సాయంత్రం భజనలు, సత్సంగాలు, సాయిబాబా మహిమలను వివరిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

రాత్రి శేజ్ హారతితో ఉత్సవాలు ముగియనున్నాయి.గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక పార్కింగ్, తాగునీరు ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు సాయినాథుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆయన ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక యువకులు విస్తృతంగా సహకరిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతతను కలిగిస్తాయని, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా హాజరై సాయినాథుని కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కుమారును పరామర్శించిన బాకం సాయికిరణ్

సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :



మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డుకు చెందిన ఆరేపల్లి కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి కావడంతో,బుధవారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాగం సాయికిరణ్ కుమార్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనారోగ్యానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుమార్ అండగా ఉంటానని భాకం సాయికిరణ్ భరోసా ఇచ్చారు.ఆరెపల్లి కుమార్ మున్సిపల్ లో కార్మికుడిగా వి ధులు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆరెపల్లి హేమన్ రాజ్, ఆరెపల్లి కిరణ్,కొండ్ర వినయ్,ప్రణయ్,ఆరేపల్లి చోటు,తదితరులు పాల్గొన్నారు.

### మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

సుల్తానాబాద్,జూలై 08(జనంసాక్షి) :

పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ తూర్పాటి భార్గవ కృష్ణ రోడ్డు ప్రమాదంలో మరణించగా, 11వ రోజు సందర్భంగా స్థానిక మానసిక వికలాంగుల కేంద్రం లో ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు యెల్ల రాజు,సుల్తానాబాద్ అసోసియేషన్ కోశాధికారి మేరుగు హరీష్,సీనియర్ ఫోటోగ్రాఫర్ గంధం రాజేష్,తుమ్మ రాజ్ కుమార్,రమేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మార్చుతుంది

### సిరిసిల్లలో రైతు భరోసా సంబురాలు

**సిరిసిల్ల టౌన్ జూలై 8 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసానిధులను రైతు ఖాతాలో జమ చేసిందని, అర్హులైన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు సూరదేవరాజు లు అన్నారు. సిరిసిల్లలోని గాంధీ చౌక్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సూరదేవ రాజు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతలకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను విడతలవారీగా ప్రభుత్వం విడుదల చేసిందని, రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతు భరోసా నిధులను విడుదల వారీగా విడుదల చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని, జూలై 4 2026 నాటికి 67.44 లక్షల మంది రైతులకు 1.18 కోట్ల ఎకరాలకు ఏడు లక్షల 135. 77 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

## అనారోగ్యంతో చిప్పలపల్లి సర్పంచ్ లచ్చయ్య మృతి

**ముస్తాబాద్ జూలై 08( జనం సాక్షి)**



మండల కేంద్రంలోని చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మా శెట్టి లచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గ్రామమంతా శోకసముద్రంలో మునిగిపోయారు. లచ్చయ్య తండ్రి గతంలో సర్పంచిగా చేసి గ్రామానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. లచ్చయ్య గతంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేసి రైతుల మన్న లలను పొందారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చిన లచ్చయ్య సేటు ముందుండి ఆర్థికంగా, మానసికముగా ఎంతో ధైర్యమును ఇచ్చే వారిని గ్రామస్తులు అన్నారు.ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై ఇప్పటికి కొనసాగుతున్నారు. సంఘం అభివృద్ధిలో కీలకపాత్ర పోషించి ఆర్యవైశ్య సోదరీ సోదరీమణుల మనుషులు గెలుచుకున్నారు. కులమత వర్గ భేదాలు లేకుండా ఒక్క ఆర్యవైశ్య పుత్రుడైన అందరితో కలిసిమెలిసి ఉండేవారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కీలక పాత్ర పోషించి జిల్లా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇందులో భాగంగానే గ్రామ సర్పంచిగా గెలుపొందినట్లు గ్రామస్తులన్నారు. అతనికి భార్య రమ కొడుకు కూతురు ఉన్నారు. ఇతడి మరణం పట్ల కుటుంబ సభ్యులకు పాటు గ్రామస్తులు మండలాల జిల్లా రాష్ట్ర నాయకులు ఆర్యవైశ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి అల్లాడి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు బుస దశరథం, వేములవాడ ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు బుస శ్రీనివాస్, సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం సత్తయ్య,, ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శి కూర సంతోష్, మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.



## కస్తూర్బా గాంధీ (కేజీవీపీ ) పాఠశాల భోజనాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ మారుతి రెడ్డి

**గంభీరావుపేట జూలై 08 (జనం సాక్షి);**

గంభీరావుపేట మండలంలోని కస్తూర్బా గాంధీ (కేజీవీపీ) ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మార్వో మారుతి రెడ్డి, ఎంఈఓ గంగారం కలిసి ఆకస్మికంగా పర్యటించి భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం వంటలు సిద్ధం చేస్తున్నారా, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే అంశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యత, రుచి, అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సంబంధిత అధికారులకు, పాఠశాల సిబ్బందికి సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.

# రేకొండ బ్రిడ్జికి నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించాలి

## మంత్రి పొన్నం తీరుపై రేకొండలో బిఆర్ఎస్ నాయకుల నిరసన ధర్నా

చిగురుమామిడి జులై 08(జనంసాక్షి):



మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ రేకొండ గ్రామంలోని బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేసిన 2కోట్ల 10లక్షల రూపాయల నిధులు ఏమయ్యాయని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ప్రశ్నించారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం నుండి ఎగ్లాస్పూర్ గ్రామానికి వెళ్లే తొక్కుడు బండల వాగుపై బ్రిడ్జి నిర్మాణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో రైతులతో కలిసి టెంట్ వేసుకుని నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పలు గ్రామాల ప్రజలు రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే,ఎన్నికలకు ముందు బ్రిడ్జి నిర్మాణాలు చేస్తామని మంత్రి పొన్నం హామీలు ఇచ్చి రెండున్నర సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు అతిగతి లేదని మండిపడ్డారు.వర్షాకాలం వస్తే రేకొండ గ్రామం జలదిగ్బంధంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,మంత్రికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు,ప్రయాణికులు వాగు వద్ద అనేక ప్రమాదలకు గురవుతున్నారని వెంటనే నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని వారు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజయ్య, ఓగులాపూర్ మాజీసర్పంచ్ బోయిని శ్రీనివాస్,ఏరుకొండ తిరుపతి,కల్వాల సంపత్ రెడ్డి, జున్నురు రవి,వర్ణ వెంకటరెడ్డి, కొరండ్ల లక్ష్మారెడ్డి,గాదెపాక నారాయణ,అందే దర్శనం,బిల్లా సంపత్ రెడ్డి,ఏరుకొండ వెంకటేశ్వర్లు,జున్నూరు కుమార్, సుధగొని రాయమల్లు, కొడముంజ శ్రీనివాస్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గంగమ్మ గుడికి భూమి పూజ



జనం సాక్షి రాయికల్:-

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని కోనమ్మ చెరువు వద్ద గంగపుత్ర సంఘం సభ్యులు గంగమ్మ గుడి కట్టుట గురించి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళ గంగమ్మ గుడి కట్టుటకు నిధుల మంజూరు చేయుటకు కృషి చేయడం జరిగింది. బుధవారం రోజున కోనమ్మ చెరువు వద్ద గంగమ్మ గుడి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎంబారి గౌతమి వెంకటేష్ ,ఉపసర్పంచ్ వినయ్ వార్డు సభ్యులు గంగాధర్, ప్రశాంత్, వనిత, రోజా, రాజలింగం, మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, మాజీ కోఆప్షన్ ముఖీద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేణు స్థానిక నాయకులు అనుమల్ల మహేష్, నరేష్, ప్రేమ్, గంగపుత్ర సంఘ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన డిఆర్డిఓ, లక్ష్మి నారాయణ

గంభీరావుపేట జూలై 08 (జనం సాక్షి);



గంభీరావుపేట మండలంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఏపీడి, నర్సింలు , ఎంపీడీవో రాజేందర్, ఏపీవో అరుణ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం మండల కేంద్రంలోని నమాజ్ చెరువు లోనిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ స్వయంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, అది పెరిగే వరకు సం రక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొం దించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమా లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ఉపాధి హామీ పనుల సందర్శన.**

ఉపాధి హామీ పనులను సందర్శించిన డీఆర్డీఓ. లక్ష్మి నారాయణ గంభీరావుపేట మండలంలో కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులను డీఆర్డీఓ పరిశీలించారు. వివిధ గ్రామాల్లో జరుగుతున్న పనుల పురోగతి, కూలీల హాజరు, నాణ్యత, నిర్వహణ తదితర అంశాలపై సందర్శించారు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ పనులను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. కూలీలకు కల్పిస్తున్న సౌకర్యాలు, వేతనాల చెల్లింపులపై ఆరా తీసి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతోపాటు ఏపీ డి నర్సింలు, ఎంపీడీవో రాజేందర్, ఏపీవో, అరుణ, టీఏలు, చారి, శ్రీవాణి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎర్రోళ్ల శంకర్, దేవయ్య, వారి సిబ్బంది కూలీలు ఉన్నారు.

## శంకరపట్నంలో యాంటీ డ్రగ్స్ డాగ్ స్క్వాడ్‌తో ఆకస్మిక తనిఖీలు

**శంకరపట్నం జూలై8 జనం సాక్షి**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో కేశవపట్నం పోలీసులు యాంటీ డ్రగ్స్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పలు కిరాణా, పాన్ షాపులు తదితర వ్యాపార సంస్థలను తనిఖీ చేసి, నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిల్వ, విక్రయాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని దుకాణ యజమానులకు సూచించారు.మత్తు పదార్థాల విక్రయాలు లేదా అక్రమ రవాణాపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అవగాహన కల్పించారు. నిబంధనలు ఉల్లంఘించి నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలు చేపట్టిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేశవపట్నం ఎస్ఐ బి. సంపత్ హెచ్చరించారు.

# రైతు భరోసా నిధుల విడుదల

### సందర్భంగా కరీంనగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

### కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్

**కరీంనగర్ బ్యూరో, జులై 8 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం "రైతు భరోసా" నిధులను విడుదల చేసిన సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గం, కొత్తపల్లి మండలం, బావుపేట్ గ్రామంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి గౌడ్ అధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులను శాలువాతో సన్మానించి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. వ్యవసాయ పెట్టుబడి సాయం కింద గత వారం రోజుల నుండి 1 ఎకరా నుండి 8 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ, సబ్సిడీ, బోనస్, వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాలతో రైతన్నకు సహాయం చేస్తోందని అన్నారు. ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం చూసేందుకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద "రైతు భరోసా" పథకం ద్వారా సంవత్సరానికి ఎకరాకు రూ. 12,000 చొప్పున అందిస్తుందని గుర్తు చేశారు. రైతు భరోసా, రైతు భీమా పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల



కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి గౌడ్, మడుపు మోహన్, బోనాల మురళి, అమ్మిడిశెట్టి కనకయ్య, దుర్గమ్మ, అంజయ్య, గురుమురళి, ప్రభాకర్, చంద్రయ్య, రావునేని సంపత్, గుండ మల్లేశం, సుంకె రాజు, బండపల్లి చందు, పెంట శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో జూలై 10న భారీ జాబ్ మేళా

**కరీంనగర్ టౌన్, జూలై 08, ( జనం సాక్షి)**

కరీంనగర్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ (శుక్రవారం) ఉదయం 11 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నారు. కరీంనగర్‌లోని కాకతీయ టయోటా సంస్థలో ఖాళీగా ఉన్న పలు ఉద్యోగాల భర్తీకి ఈ మేళా ఏర్పాటు చేశారు. టీమ్ లీడర్లు, సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు, సేల్స్ ఆఫీసర్లు, ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్‌లు సహా సుమారు 20 పోస్టులను భర్తీ చేయనున్నారు. 10వ తరగతి, ఐటీఐ, డిగ్రీ, బీకాం విద్యార్హత కలిగిన 18?25 ఏళ్ల యువత అర్హులు. ఎంపికైన వారికి నెలకు రూ. 12,000 నుంచి రూ. 25,000 వరకు వేతనం అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆధార్ కార్డు, విద్యార్హత ధ్రువపత్రాలు, ఎస్ఎస్‌సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం (ఉంటే), తాజా పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, బయోడేటాతో హాజరుకావాలని సూచించారు. వివరాలకు 99082 30384, 99633 57250 నంబర్లను సంప్రదించవచ్చు.

# బీజేపీ మండల స్థాయి సమావేశం

**గంభీరావుపేట జూలై 08 (జనం సాక్షి);**

గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో (బీఎల్ఓల)2 ఏజెంట్ల మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా (సార్) సహ ఇంచార్జ్ మల్లారపు సంతోష్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ఓటరు జాబితా పరిశీలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం వంటి అంశాలపై నాయకులు బీఎల్ఓలకు ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. కోడె రమేష్ మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేరవేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి దేవ సాని కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ పొన్నాలపల్లి సర్పంచ్ మహేష్, బండ దేవయ్య, నాయకులు నాగరాజు గౌడ్ సర్వోత్తమ్, దేవేందర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలు

### పారమిత పాఠశాలల అధినేత డా.ఇ. ప్రసాదరావు

**కరీంనగర్ బ్యూరో, జులై 8 (జనంసాక్షి) :**

స్థానిక నగరంలోని మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ విద్యాసంవత్సర ప్రారంభంలోనే విద్యార్థులలో నైపుణ్యాలు, భాద్యతాయుతంగా, భవిష్యత్తుకు తగిన విధంగా తయారవడానికి పాఠశాల ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని హౌస్ సిస్టం ద్వారా విద్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా సిద్ధం చేసి ఒక్కొక్క గ్రూపుకు ఒక విద్యార్థి నాయకున్ని ఎంపిక చేసి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచే కార్యక్రమాన్ని పాఠశాలల అధినేత డా. ఇ. ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థిని, విధ్యార్థులు చేసిన కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రతి విద్యాసంవత్సరం విద్యార్థులు చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో హౌస్ లు (బృందాలు) గా ఏర్పడి విద్యా విషయాలలో గాని, ఆటలు పాటల విషయాలలో గాని, సాంస్కృతిక అంశాలలోగాని పోటీపడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారు. ఈ సంధర్భంగా హౌస్ లకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి చిన్నారులలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్ , వినోద్ రావు,వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పారిశుధ్య పనులను సందర్శించిన ఎంపీడీవో

**కథలాపూర్ జూలై 8 (జనం సాక్షి)**

కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామాన్ని మండల పంచాయతీ అధికారి ప్రదీప్ కుమార్ సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను, నర్సరీ, కంపోస్ట్ షెడ్ లని, గ్రామ పంచాయతీ రికార్డు లను పరిశీలించి పలు సూచనలు చేసారు. ఇంటిపన్నులు సకాలంలో వసూలు చేయాలని ఆదేశించారు. సర్పంచ్ బద్దం మహేందర్ ఉపసర్పంచ్ గంగ పోచయ్య తో కలిసి వనమహోత్సవం లో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, గ్రామ స్థాయి సిబ్బంది, ఐకేపీ మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేదో సంపత్తి హక్కు)సాధించిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డి









**జమ్మికుంట, జులై 08 (జనం సాక్షి):** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామ నివాసి అయిన డాక్టర్ కాటిపల్లి లింగారెడ్డికి భారత ప్రభుత్వ మేదో సంపత్తి హక్కుల విభాగం భారతీయ పేటెంట్ (ఉత్పత్తి మేదోసంపత్తి హక్కు) ను మంజూరు చేసింది. "స్మార్ట్ ఇన్వెంటరీ కంట్రోల్ డివైస్ ఫర్ స్మాల్ బిజినెస్ స్టాక్ అండ్ ఆర్డర్ ఫ్లో మేనేజ్‌మెంట్" అనే ఆవిష్కరణకు లింగారెడ్డి బృందానికి భారతీయ పేటెంట్ లభించింది. చిన్న వ్యాపార సంస్థలలో స్టాక్(సరుకు) నిర్వహణ, ఇన్వెంటరీ(సరుకు నిల్వల)పర్యవేక్షణ ఆర్డర్ ప్రవాహాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ పరికరం రూపొందించబడింది. ఈ ఆవిష్కరణ ద్వారా మానవ తప్పిదాలు తగ్గడం, స్టాక్ కొరత లేదా అధిక నిల్వలను నివారించడం, వ్యాపార సామర్థ్యాన్ని పెంచడం సాధ్యమవుతుంది. ఇది రియల్-టైమ్ ఇన్వెంటరీ సమాచారాన్ని అందించడం ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది. ఈ సాంకేతిక ఆవిష్కరణ,రిటైల్ దుకాణాలు,టోకు వ్యాపారులు,మెడికల్ షాపులు,కిరాణా దుకాణా లు, గిడ్డంగులు ఇతర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఈ పేటెంట్ చిన్న వ్యాపారాల



డిజిటల్ రూపాంతరానికి స్మార్ట్ వ్యాపార నిర్వహణకు తోడ్పడుతుంది. దీనివల్ల స్టాక్ కదలికలు, ఇన్వెంటరీ నవీకరణలు, ఆర్డర్ ప్రాసెసింగ్ కు సమర్థవంతమైన కార్యాచరణ విధానం రూపొందించబడింది. ఈ పేటెంట్ సాంకేతికత ఆధారిత వినూత్న పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాల అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ పేటెంట్ అభివృద్ధిలో, ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ ఫ్లోచార్ట్ రూపకల్పన,అభివృద్ధి లో డాక్టర్ లింగారెడ్డి కీలక భూమికను నిర్వర్తించారు. డాక్టర్ లింగారెడ్డి ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజరాబాద్ లో వాణిజ్య శాస్త్ర సహాయ ఆచార్యుడిగా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ పేటెంట్ పొందిన లింగారెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, సహచర అధ్యాపకులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు,గ్రామస్తులు తదితరులు అభినందించారు.

# తాడిచెర్ల బొగ్గు బ్లాక్-2ను సింగరేణికి కేటాయించడంలో బిఎంఎస్ కీలక పాత్ర..

## బిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి..



**గోదావరిఖని, జనంసాక్షి :** తాడిచెర్ల బొగ్గు బ్లాకు-2ను సింగరేణికి కేటాయించడానికి బిఎంఎస్ కీలకపాత్ర పోషించిందని బిఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి అన్నారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల బొగ్గు బ్లాక్?ఎఎను సింగరేణికి కేటాయించే ప్రక్రియలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కీలక పాత్ర పోషించిందని వడ్డేపల్లి తెలిపారు. గత నెల 30వ తేదీన బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి గారి ఆదేశాల మేరకు, సంఘం ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు & గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారిని కలిసి తాడిచెర్ల బొగ్గు బ్లాక్?ఎఎను సింగరేణికి కేటాయించాలని కోరుతూ సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించిందని తెలిపారు.

సింగరేణిలో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో సంస్థ భవిష్యత్తు, కార్మికుల ఉపాధి భద్రత దృష్ట్యా తాడిచెర్ల బ్లాక్?ఎఎ అత్యంత కీలకమని, ఇందులో సుమారు 277 మిలియన్ టన్నుల నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. సింగరేణికి ఉన్న అనుభవం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన యంత్రాంగాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి, కోల్ బ్లాకుల బిడ్డింగ్ ప్రక్రియలో సింగరేణి పాల్గొంటే అవసరమైన చర్యలు తీసుకుని కేటాయింపునకు సహకరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే మణుగూరు పీకే ఓసీ?ఎ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు, ఇల్లందు పూసపల్లి ఓసీ ప్రాజెక్టుల విషయంలో కూడా సానుకూల నిర్ణయాలు తీసుకునేందుకు చర్యలు చేపడతామని వెల్లడించినట్లు చెప్పారు. తాడిచెర్ల బ్లాక్?ఎఎ సింగరేణికి రావడం వల్ల సంస్థ భవిష్యత్తు మరింత బలోపేతం కావడంతో పాటు సుమారు 1,400 మంది కార్మికులకు ఉపాధి భద్రత లభిస్తుందని, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందని వడ్డేపల్లి కుమారస్వామి తెలిపారు. ఈ తాడిచర్ల బ్లాక్ .2 కేటాయించడం సందర్భంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు అండ్ గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి, అలాగే బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డికి సింగరేణి కార్మికుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కార్మికుల సంక్షేమం, పరిశ్రమ అభివృద్ధి, దేశ ప్రగతి అనే లక్ష్యాలతో నిరంతరం పనిచేస్తూ, సింగరేణి అభివృద్ధి మరియు కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం తన పోరాటాన్ని కొనసాగిస్తుందని



తెలిపారు. సింగరేణి కార్మికులందరూ సంఘీభావంతో (బిఎంఎస్)కు మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య ,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వై. సారంగపాణి, కేంద్ర కోశాధికారి సాయి వేణు సతీష్,కేంద్ర వైస్ ప్రెసిడెంట్ అరకాల ప్రసాద్, ఏరియా సెక్రెటరీ మేడ రామ్మూర్తి, ఈముల సత్యనారాయణ, ఎల్లాపుల కోటయ్య, సంఘాని సాంబయ్య, గాలి పెల్లి తిరుపతి, గాజుల వెంకటస్వామి, బండారి శ్యాంసుందర్, జనగామ రాజలింగు, లక్ష్మణ్ ,అశోక్ ,సతీష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# సర్ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

## మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి

సైదాపూర్ జూలై 08 (జనం సాక్షి): ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బుధవారం . మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ రామచంద్రపూర్ గ్రామంలో జరుగుతున్న సర్ ప్రక్రియను పర్యవేక్షించారు గ్రామంలో కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల సవరణ, మార్పులు, చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ , అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువత వెంటనే తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలోని ప్రతి కుటుంబంలోనూ ఒక్క ఓటు కోల్పోకుండా చూడవలసిన బాధ్యత బి ఎల్ ఓ బి ఎల్ ఏ లదే బాధ్యత అని అలాగే అన్ని వివరాలను పరిశీలించి, అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ఇంచార్జ్ గూళ్ల రఘు బి ఎల్ ఏ రమేష్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ గుంటి సమ్మయ్య వెంకటస్వామి గొట్టె కొమురయ్య సమ్మె కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సీఎం రేవంత్.. రాజ్ ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి :** హైదరాబాదులో బుధవారం వైయస్సార్ జన్మదిన పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం ఎ. రేవంత్ రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడారు. మాజీ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి గా డాక్టర్ వై.ఎస్. రాజసేఖర రెడ్డి చేసిన సేవలను వారు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయన అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని వారు పేర్కొన్నారు. ప్రధానంగా ఫీజు రీయింబర్స్మెంట్, పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం లాంటి బృహత్తర పథకాలను చేపట్టారని వారు కొనియాడారు. వైయస్సార్ చేసిన సేవలు ఇప్పటికీ గుర్తుండి పోతాయని వారు అన్నారు. డాక్టర్ వై.ఎస్.ఆర్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో నిత్యం ఉంటాయని, పేదలకు ఆయన అందించిన సేవలను ప్రశంసించారు.

# బీ.ఎల్.ఓ & బీ.ఎల్.ఏ ల సమన్వయ సమావేశం



**మల్లాపూర్, జూలై 08(జనంసాక్షి)** మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ లో ప్రత్యేక సమగ్ర సవరణ (సాంఖీ)కార్యక్రమం పై రెండవ విడత బీ.ఎల్.ఓ మరియు బీ. ఎల్.ఏ ల సమావేశం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ అధ్యక్షతన బుధవారం జరిగినది. బీ.ఎల్.ఓ లు పలు సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో బీ.ఎల్.ఓ లు గంగా భవాని,ఎం.వసంత,రాధ-సతీష్ ,ఎం.రాధ,రెవెన్యూ సిబ్బంది జీ.పీ.ఓ జల,రికార్డు అసిస్టెంట్ రజిత,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుక

**మల్లాపూర్,జులై 08(జనంసాక్షి)** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మల్లాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలు మధ్యల స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు మాట్ల సోమయ్య మరియు కాంగ్రెస్ నాయకులు పుండ్రా శ్రీనివాస్ రెడ్డి పుండ్రా లక్ష్మారెడ్డి మరిపెల్లి మల్లయ్య గ్రామ ఉపసర్పంచ్ గడ్డం సోమారెడ్డి వార్డ్ మెంబర్ల అరికుప్పల రాజ్యం షబ్బీర్ కోటగిరి ఆనంద్ గౌడ్ ఉప్పులూరి సురేష్ ఓఎన్ఆర్ క్యాతం సురేష్ రెడ్డి కో ప్పెన రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ సాయంతో పోయిన మొబైల్ స్వాధీనం..

## యజమానికి అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు



**కరీంనగర్ రూరల్, జూలై 08, (జనంసాక్షి):** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను సీఈఐ ఆర్ పోర్టల్ సాయంతో గుర్తించి యజమానికి కరీంనగర్ రూరల్ పోలీసులు అప్పగించారు. కరీంనగర్‌కు చెందిన నరేష్ తన రెడ్‌మీ మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో కేంద్ర ప్రభుత్వ సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు సాంకేతిక ఆధారాలను విశ్లేషించి హైదరాబాద్‌లో ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసి యజమాని నరేష్‌కు అప్పగించారు. మొబైల్‌ను తిరిగి అందించినందుకు బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివరాలను కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.



# ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు టీసీఎస్ - 2026 లో ఉద్యోగాలకు 11 మంది ఎంపిక

## కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి.

**కరీంనగర్ బ్యూరో, జులై 8 (జనంసాక్షి) :** ప్రతిష్ఠాత్మక టీసీఎస్ – 2026 నియామకాల్లో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల, కరీంనగర్ కు చెందిన 11 మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికై మరోసారి కళాశాల ప్రతిష్ఠను చాటారు. ఎంపికైన విద్యార్థినుల ఫలితాలను మంగళవారం రోజు ఈ-మెయిల్ ద్వారా విడుదల చేశారు. ఈ నియామక ప్రక్రియను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి నెలలో నిర్వహించగా, తుది ఇంటర్వ్యూలు జూన్ 19న హైదరాబాద్‌లో నిర్వహించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియలో ఆల్ఫోర్స్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి టీసీఎస్‌లో ఉద్యోగ అవకాశాలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి ఎంపికైన విద్యార్థినులను అభినందించి సన్మానించారు. అలాగే వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని, విద్యార్థినుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం కలిసి ఈ విజయాన్ని అందించాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థినులు దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేలా ఆల్ఫోర్స్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ అభినందన కార్యక్రమానికి టాస్క్ ప్రాంతీయ సమన్వయకర్త గంగాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. ఉపాధి అవకాశాల కల్పనలో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల విశేష కృషి చేస్తోందని కళాశాల కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్, అధ్యాపక బృందం, ఎంపికైన విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## పుట్టినరోజు సందర్భంగా "మా అభాగ్యుల" వృద్ధాశ్రమంలో దుప్పట్లు, పండ్ల పంపిణీ

**గంభీరావుపేట జూలై 08 (జనంసాక్షి);**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని "మా అభాగ్యుల "వృద్ధాశ్రమంలో చికోడు గ్రామానికి చెందిన కరెడ్ల తిరుమల తిరుమల్ రెడ్డి దంపతుల కుమారుడు, నవీన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఓ దాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ "మా అభాగ్యుల" వృద్ధాశ్రమంలోని వృద్ధులకు 40,000 విలువ గల దుప్పట్లు, టవాలా,ప్లేటు గ్లాసు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆశీర్వాదాలు తీసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మా అభాగ్యుల నిర్వాహకులు మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ, పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకోవడం కంటే సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ, చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మ న ఆంజనేయులు, మాజీ ఉపసర్పంచ్ నాగరాజు, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్, వార్డ్ మెంబర్ పెద్ద వెంకటస్వామి కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం..



**మల్లాపూర్,జూలై 08(జనంసాక్షి)**

రాఘవపేట గ్రామంలోని వాటర్ ట్యాంక్ నుండి సుద్దు రాజారెడ్డి స్వేటర్ ల వరకు డ్రైనేజీ నిర్మించాలని మన రాఘవపేట ముద్దు బిడ్డ,కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయన్న ని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే డ్రైనేజి నిర్మాణానికి ఈజీయస్ నిధుల నుండి నిధులు మంజూరు చేయించగా నేడు ఆ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య,పంచాయితీ కార్యదర్శి మోహన్ నాయక్,మాజీ ఉప సర్పంచ్ అమీన్ వార్డ్ సభ్యులు చిట్యాల సుశీల నర్సయ్య బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు బైరీ రవికుమార్ యాదవ్ నాయకులు బైరి రాకేష్ యాదవ్,సుద్దు రాజారెడ్డి, మంగళరాపు ఆనంద్, సోము అభి, నవీన్, కారోబార్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## ఖనీలో వైయస్సార్ జయంతి వేడుకలు..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాలతో ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో వైయస్సార్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపెల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, సీనియర్ నేతలు కాల్వ లింగస్వామి, మధరబోయిన రవి కుమార్ అతిధులుగా పాల్గొని వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ నేత మెంటం ఉదయ రాజ్, నగర పాలక అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ అధికారం అంటే అధిపత్యం కాదనీ ప్రజల జీవితాలను మార్చే బాధ్యత అని అన్నారు.

తన జీవితాంతం ఆచరించి చూపించిన నేత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని వెంకన్న కొని యాడారు. సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూళికట్ట సతీష్, ఎండి ముస్తఫా, గట్ల రమేష్, మారెల్లి సుశీల రాజిరెడ్డి, కల్వల రంజిత్, సీనియర్ నాయకులు దీటి బాలరాజు, తిప్పారపు శ్రీనివాస్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, బాల రాజ్ కుమార్, శేఖర్ యాదవ్, నజీముద్దీన్, గఫూర్, కీర్తి నాగరాజు, బండి రాము, మోబిన్, కుంట సది, శంకర్, హమీద్, పీక అరుణ్, సాయి, ప్రసంగి, దినేష్, జూన్స్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## తండాలకు మౌలిక వసతుల కల్పన వసతుల కల్పన లక్ష్యం..

**○పెగడపల్లి మండలంలో రోడ్ల అభివృద్ధి రూ. 68 కోట్లు..**

**○మద్దులపల్లి గిరిజన భవనానికి రూ. 25 లక్షలు.**

**○సీత్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి..**

**ధర్మపురి జగిత్యాల జిల్లా జులై 07(జనంసాక్షి) :**

ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి తండా, గూడెంకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు పెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బంజారాల సీత్ల పండుగ వేడుకల్లో భాగంగా మంగళవారం పెగడపల్లి మండలం మద్దులపల్లి, ఏడు మోటాలపల్లి, రాజారాం తండాల్లో జరిగిన సీత్ల పండుగ వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి తండలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. పెగడపల్లి మండలంలోని పలు తండాలను కలుపుతూ రూ. 68 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు మంత్రి వివరించారు. నియోజకవర్గంలోని తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి వివరించారు.

మద్దులపల్లి గ్రామంలో గిరిజన భవన నిర్మాణానికి రూ. 25 లక్షలు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. మద్దులపల్లిలో గిరిజన భవన నిర్మాణానికి రెండు ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించాలని మంత్రి ఆదేశించారు.

# అనుమానాస్పద మృతిపై దర్యాప్తు వేగవంతం..

## - సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..



**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు కాలనీలో నివాసముంటున్న ఎల్లపూల రమణమ్మ (65) తన నివాసంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల సమాచారంతో మృతురాలి కుమారుడు ఇంటికి వచ్చి చూడగా, రమణమ్మ మంచంపై మృతి చెంది ఉండగా, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చెవికమ్మలు, సుమారు ఐదు తులాల బంగారు గాజులు కనిపించకపోవడంతో అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

దర్యాప్తులో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సంఘటన స్థలం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, మృతురాలి కుమారుడితో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరిపైనైనా అనుమానం ఉన్నా, లేదా ఘటనకు సంబంధించిన ఏదైనా కీలక సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి, నిందితులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి నుంచి కేసు దర్యాప్తు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి విచారించాలని, కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సేకరించి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని,ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులను త్వరితగతిన పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు.

## గంభీరావుపేట మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు:రైతు సంబరాలు

గంభీరావుపేట జూలై 08 (జనం సాక్షి);

గంభీరావుపేట మండలంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, రైతులు, పేదల అభ్యున్నతికి చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబరాలు**

గంభీరావుపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను శాలువాలతో సత్కరించి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, రైతుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు,జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల బాలలక్ష్మి,

మండల అధ్యక్షులు నిమ్మల,తిరుపతి, దమ్మ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ మెంబర్ నరేష్,గ్రామ అధ్యక్షులు జోగు సురేష్, తాజ్, బాలకృష్ణ, నిశాంత్ బాలయ్య,శేఖర్, సోషల్ మీడియా గౌరీ శంకర్, రాజు గౌడ్, ఎల్ల బాలకృష్ణ, లక్ష్మీనారాయణ, రామచంద్రన్ గౌడ్, అక్బర్, అక్క పెల్లి బాలయ్య, సీనియర్



నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విధుల్లో ఉండగానే సెక్యూరిటీ గార్డు మృతి



పిట్లం: (జనంసాక్షి):
స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పిట్లంకు చెందిన బొమ్మల ప్రభాకర్ (41) గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం అర్ధరాత్రి విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆయనకు తీవ్ర ఛాతినొప్పి రావడంతో కుటుంబ సభ్యులు పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమించడంతో బాన్సువాడ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే మార్గమధ్యలోనే ప్రభాకర్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్, వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, ఏఎంసీ సెక్రటరీ శ్రీకాంత్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభాకర్ కుటుంబానికి మార్కెట్ కమిటీ తరపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## బిఎల్ఏలకు సహకారం అందించాలి

**- ఆర్మూర్ బీసీ సెల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొండి రమణ**



ఆర్మూర్,జూలై 8(జనంసాక్షి):
అర్హులైన ప్రతి పౌరుడు బిఎల్ఏ ఫారంలను నింపి ఓటర్ జాబితాలో ఓటు ఉండేలా చేసుకోవాలని ఆర్మూర్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు దొండి రమణ తెలిపారు. ఆర్మూర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల కమ్యూనిటీ హాల్లో వార్డు ప్రజలకు ఎస్ఐ ఆర్ ఫారంలలు నింపుతూ సహకారం అందించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అమూల్యమైందన్నారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించాలనుకుంటే ఓటర్ జాబితాలో ఓటు ఉండడం అత్యవసరమన్నారు. పేరు ఓటరు జాబితాలో కొత్తగా నమోదు చేయాలన్నా, పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు చేయాలన్నా, తప్పులను సరిదిద్దాలన్నా, సంబంధిత ఫారములను పూర్తి చేసి అందించాలన్నారు. ప్రతి కుటుంబం తమ ఓటరు వివరాలను ఒకసారి తప్పకుండా పరిశీలించుకోవాలని కోరారు.

### భిక్కనూరులో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు




భిక్కనూరు జూలై 07 (జనం సాక్షి)
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం భిక్కనూరు పట్టణంలో ఘనంగా నివాళు లర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు, ప్రజలకు అందించిన పలుసంక్షేమ పథకాలు వారి పాలన,రైతులకు పేదల అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్కనూరు సర్పంచ్ రేఖా సుదర్శన్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, వెంకటేష్,గాల్ రెడ్డి,దయాకర్ రెడ్డి,లింబాద్రి,మైపాల్ రెడ్డి, కుంట లింగారెడ్డి,రాజాబాబు గౌడ్‌తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్,ఉపసర్పంచ్ లు పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. అనంతరం ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## నేరెళ్లలో విషాదం.. కెనాల్ లో పడిన ట్రాక్టర్ డ్రైవర్ మృతి



ధర్మపురి జగిత్యాల జిల్లా జూలై 07 (జనంసాక్షి) :
ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ ప్రమాదం జరిగింది. పొలం పనులు ముగించుకొని వస్తుండగా ట్రాక్టర్ అదుపుతప్పి కెనాల్లో పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ గౌరీ గంగయ్య(42)అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఎంపీఓ

## ఓటర్లకు సహాయం అందించాలి: ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి

పెద్ద కొడప్గల్ జూలై 08 (జనంసాక్షి):
ఓటర్లకు బిఎల్ఓ లు ఎన్యూమరేషన్ ఫామ్ నింపడంలో సహాయం అందించాలని పెద్ద కొడప్గల్ ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని కాటేపల్లి, కాటేపల్లి తాండ గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ ను పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్యుమరేషన్ ఫామ్ లో తప్పిదాలకు తావులేకుండా నింపుటకు ఓటరులకు బూత్ స్థాయి అధికారులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు ప్రదీప్, రాములు, ఇమ్రాన్ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.





## నీటి ఎద్దడి నివారణకు బోరు వేయించిన సర్పంచ్

పిట్లం జూలై 08(జనం సాక్షి)
పిట్లం మండల పరిధిలోని కంబాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 7 వార్డు లో, ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య ఉంది అని గుర్తించి తక్షణమే ప్రజలకు తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బుధవారం నూతన బోరు బావికి సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ కొబ్బరికాయ కొట్టి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్య ఉందని కావున ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈరోజు బోరు వేయడం జరిగిందని అన్నారు. అత్యవసర సమస్యపై తక్షణ చర్యలు తీసుకున్న సర్పంచ్ కు వార్డ్ సభ్యులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలని కాలనీ వాసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర అంజవ్వ, గ్రామ అధ్యక్షులు రమేష్ దేశాయ్, సొసైటీ డైరెక్టర్ శివకుమార్,గ్రామ పంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షక శాఖ వారిచే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

### భీంగల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల




స్టూడెంట్స్ కౌన్సిలింగ్ కార్యక్రమంలో భాగంగా రక్షక శాఖ వారిచే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం మరియు మన ఊరు మన భద్రత మన బాధ్యత కార్యక్రమం జరిగింది . ఇందులో భాగంగా నిజామాబాద్ ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు ఏవిధంగా జరుగుతున్నాయో వివరణ ఇస్తూ చాలామంది వేగంగా వాహనాలను నడుపుతూ ప్రాణాలను కోల్పోతున్నారు. వేగంగా నడపడం మంచిది కాదని, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదనీ , హెల్మెట్ లేకుండా వాహనం నడపరాదు అంతేకాదు మద్యము సేవించి కూడా వాహనం నడపరాదు. యుక్త వయసులో ఉన్న విద్యార్థులు చాలా జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేస్తూ. త్రిబుల్ డ్రైవ్ చేయకూడదనీ, ఆటోలో వెళ్లి ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులు ఎందరో ఉన్నారని అంటూనే ఆటో డ్రైవర్ లు తప్పతాగి డ్రైవింగ్ చేసే వారు చాలా మంది ఉన్నారని చెప్పి మనమే జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేశారు. ఇష్టంతో కష్టపడి చదివితే ఎందరో గొప్పవారైనటువంటి ఆదర్శమూర్తుల సరసన మీరు కూడా నిలుస్తారని అనేకమందిని ఉదాహరణ తీసుకొని తన మాటలను వివరించారు.

అనంతరం భీంగల్ పట్టణ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ ముఖ్యంగా 18 సంవత్సరాల నిండకుండా ఎవరు కూడా వాహనాలను నడపడానికి అర్హత లేదని మరియు లైసెన్స్ లేకుండా వాహనాలను నడపకూడదని తగిన విధంగా సూచనలు చేశారు. ఎవరు కూడా సైబర్ క్రైమ్ లో ఇరుక్కోకూడదు . విద్యార్థి దశలో కేసులు వారిపై అయినట్లయితే వారు ఏ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులు కాదు అని సూచన చేశారు. రక్షక శాఖ వారు తల్లిదండ్రుల కంటే ఎక్కువగా యుక్త వయసులో ఉన్నటువంటి వారికి ఎన్నో జాగ్రత్తలను అందిస్తూ ముఖ్యంగా ఈ వాహనాల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వారు చెప్పినటువంటి విషయాలు చాలా అద్భుతం మరొక్క విషయము ఏమనగా ఈ వయసులో ఉన్నటువంటి విద్యార్థులు వాహనాలకు దూరంగా ఉండాలి అంతేకాదు తమ ప్రాణాలను కోల్పోతే తమ తల్లిదండ్రులు ఎంత బాధపడతారో అన్న విషయాన్ని వివరిస్తూ అమూల్యమైన సందేశం ఇచ్చారు. ఇందులో భాగంగా సీఐ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఏ విధమైన మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా విద్య పైననే దృష్టి సారించాలని కోరారు. ఎవరు కూడా బైకుల పైన ముగ్గురు ఎక్కి వెళ్ళకూడదు మరియు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కోరుతూ సెల్ ఫోన్లకు చాలా దూరం ఉంటేనే మనం అనుకున్న లక్ష్యం అందుకుంటారనీ సూచనలు చేశారు. ఇందులో భాగంగానే కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో ఇట్లాంటి అవగాహన సదస్సులు పెట్టడం వల్ల మా విద్యార్థులకు మరియు మా కళాశాల అధ్యాపక బృందానికి ఎంతో మేలుకుంటుందని వారు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఏ విధమైన మత్తు పదార్థాలను బానిస కావద్దని అంతే కాదు లైసెన్సు లేకుండా బైకులను డ్రైవ్ చేయకూడదని అలా డ్రైవ్ చేసి ప్రాణాలను కోల్పోతే తల్లిదండ్రులకు తీరని నష్టం బాటిల్లుతుందని , అంతేకాకుండా సైబర్ క్రైమ్ అనేది పెద్ద నేరం ప్రమాదకరమైనటువంటిది కాబట్టి ఇందులో ఎవరు కూడా అరెస్టులు కావద్దని విద్యార్థులను కోరినారు . ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్స్ డాక్టర్ మండలోజు నర్సింహ స్వామి మరియు పల్లె శ్రీనివాస్ గౌడ్ లు మరియు కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

